సాక్షి
పశ్చిమగోదావరి
శుక్రవారం । 12 । జూలై । 2024



100 రోజుల అవగాహన

పెనుగొండ: మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలిచేందుకు 100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయకుమారి తెలిపారు.



ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందజేత

పాలకొల్లు అర్బన్: విదేశాల్లో స్థిరపడ్డ ఎన్నారైలు తమ్మినీడి మూర్తి, కృష్ణ కిషోర్ రూ.75 వేల విలువైన ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను మానవత సంస్థ సభ్యులకు అందజేశారు.



వామనావతారంలో..

ద్వారకాతిరుమల: లక్ష్మీపురంలోని సంతాన వేణుగోపాల జగన్నాథ, వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారు వామనావతారంలో దర్శనమిచ్చారు.

న్యూస్‌రీల్

విశాఖ ఉక్కును కాపాడాలి



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

భీమవరం: తెలుగుజాతి హక్కు.. విశాఖ ఉక్కు అమ్మకాన్ని ఆపాలని, చంద్రబాబు, పవన్‌కల్యాణ్ తమ వైఖరిని ప్రజలకు స్పష్టం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. మెంటేవారితోటలోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద గురువారం నిర్వహించిన ఆందోళనలో బలరాం మాట్లాడుతూ కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి, సహాయ మంత్రి శ్రీనివాస వర్మ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సందర్శిస్తున్నారని, విశాఖ ఉక్కును కాపాడేందుకు వస్తున్నారా లేక అమ్మేందుకు వస్తున్నారా ప్రజలకు స్పష్టం చేయాలన్నారు. విశాఖ ఉక్కుని నష్టాల్లోకి నెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యుడు ఎం.వైకుంఠరావు, పట్టణ కమిటీ సభ్యుడు మల్లిపూడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ తప్పనిసరి



ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): జనాభా నియంత్రణకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ దిశగా వైద్యారోగ్య అధికారులు కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు అన్నారు. గురువారం వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణంలో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జనాభా పెరుగుదలతో సహజ వనరులు అంతరించి అనర్థాలు చోటుచేసుకుంటాయని, సుస్థిర అభివృద్ధి, కుటుంబ నియంత్రణ, పేదరికంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాతాశిశు శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ, బిడ్డ బిడ్డకు మధ్య అంతరం ఉండేట్టు అవగాహన కల్పించాలన్నారు. డీఎంహెచ్‌ఓ డి.ఉమామహేశ్వరరావు, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాత రాణి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ డి.సుబ్బలక్ష్మి, జిల్లా గణాంక అధికారి ప్రసాద్, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, భీమవరం మదర్ నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో యువకుడు మృతి

ఆకివీడు: స్థానిక సమతానగర్ రోడ్డులోని రొయ్యల చెరువు వద్ద విద్యుదాఘాతంతో యాళ్ల రమేష్ అనే వ్యక్తి మృతి చెందినట్టు ఎస్సై బి.నాగబాబు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. మండలంలోని తరటావ గ్రామానికి చెందిన రమేష్ ఆకివీడు సమతానగర్ రోడ్డులోని చెక్కా రాంబాబు చెరువు వద్ద కూలి పనికి వెళ్లి పచ్చగడ్డి కోస్తుండగా విద్యుత్ తీగను తాకడంతో షాక్‌కు గురై మృతిచెందాడు. మృతుడి భార్య ఉషారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం



పాలకొల్లు సెంట్రల్: పట్టణంలోని న్యూక్లాత్ మార్కెట్ నందు గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. గురువారం పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాలకొల్లులోని న్యూక్లాత్ మార్కెట్ ప్రాంతంలో న్యూ లిటిల్ రోజ్ మెన్స్ వేర్ అండ్ కిడ్స్ వేర్ షాపు ముందు ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు పట్టణ ఎస్సై 94407 96668, 08814 222333 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

సబ్సిడీపై నిత్యావసరాలు

ఏలూరు(మెట్రో): జిల్లాలోని రైతుబజార్లలో కందిపప్పు, బియ్యం సబ్సిడీపై విక్రయించేందుకు ఆరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఏలూరు పత్తేబాద్ రైతుబజార్‌లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో కందిపప్పు, బియ్యం కౌంటర్లను ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణిలతో కలిసి ఆయన ప్రారంభించారు. బియ్యం కిలో రూ.49కు, కందిపప్పు రూ. 160కు విక్రయిస్తామని ఎంపీ తెలిపారు.

ఒక్కరికే 'వందనం'.. తల్లులకు శఠగోపం

చంద్రబాబు మార్కు మోసం !

- తల్లికి వందనం పథకం అమలులో ప్రభుత్వం పిల్లిమొగ్గలు
- ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఇస్తామని హామీ
- ఇప్పుడు ఒక్కరికే పథకాన్ని వర్తింపజేసేలా అడుగులు
- ఒక్కో తల్లికి రూ.15 వేలు అంటూ మెలిక
- ఆందోళనలో తల్లిదండ్రులు



ఈరోజు హామీ ఇస్తున్నా.. తల్లికి వందనం కింద సంవత్సరానికి ప్రతి ఒక్క బిడ్డకీ రూ.15,000 ఇచ్చే బాధ్యత నాదీ. ఒక్కరు నిబంధన లేదు. ఇద్దరుంటే ఇద్దరికిస్తా.. ముగ్గురుంటే ముగ్గురికిస్తా.. నలుగురుంటే నలుగురికిస్తా..

– ఏప్రిల్ 5న నరసాపురం, పాలకొల్లు, ఏప్రిల్ 10న తణుకు, మే 10న ఉండిలో జరిగిన ప్రజాగళం సభల్లో చంద్రబాబు ఇచ్చిన హామీ.

స్కూల్‌కు వెళ్లే ప్రతి విద్యార్థికీ సంవత్సరానికి రూ.15,000. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ ఆ తల్లికి అందజేస్తాం. కూటమి హామీల అమలు బాధ్యత నేను తీసుకుంటాను.

– ఏప్రిల్ 10న తణుకు, ఏప్రిల్ 21న నరసాపురం, భీమవరం, ఏప్రిల్ 29న తాడేపల్లిగూడెంలలో జరిగిన సభల్లో పవన్‌కళ్యాణ్ చెప్పిన మాటలివి.

మళ్లీ చెబుతున్నాను.. రాసిపెట్టుకోండి.. నీకు పదిహేను వేలు.. నీకు పదిహేను వేలు.. నీకు పదిహేను వేలు..

–పాలకొల్లు ఎన్నికల ప్రచారం సందర్భంగా ఓ ఇంటి వద్ద చిన్నారులను చూసి నిమ్మల రామానాయుడు చెప్పిన మాటలివి. ఈ వీడియో బాగా వైరల్ కూడా అయ్యింది.

సాక్షి, భీమవరం: తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ ఆర్థికసాయం చేస్తామని ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు అక్కచెల్లెమ్మలకు హామీ ఇచ్చారు. ఒక్క విద్యార్థికే అనే నిబంధన లేదని చంద్రబాబు చెబితే.. పిల్లలందరికీ పథకం వర్తింపజేస్తామని పవన్‌కళ్యాణ్ అన్నారు. మంత్రి రామానాయుడు అయితే రాసిపెట్టుకోమని బల్లగుద్ది మరీ చెప్పారు. ఆచరణలోకి వచ్చేసరికి సీన్ రివర్స్ అయ్యింది. తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల్లో ఒక తల్లికి రూ.15,000 మాత్రమే ఆర్థిక సాయం అంటూ మెలిక పెట్టారు. జీఓ 29 ప్రకారం ఒక ఇంటిలో ఆధార్‌కార్డు ఆధారంగా తల్లులకు ఈ పథకం అందజేయనున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. అంటే ఒక ఇంటిలో ఒక్కరికి మాత్రమే సాయం అందనుంది. గత ప్రభుత్వంలోనూ అమ్మఒడి పథకాన్ని ఇంట్లో ఒక్కరికే వర్తింపజేశారు. అయితే ఇంట్లో అందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నేతలు మాటమార్చారు. అలాగే ఈ సాయం కూడా ఎప్పుడు అందిస్తామనే విషయాన్ని ప్రకటించలేదు.

తల్లులకు నిరాశే.. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఇప్పటివరకు నమోదైన ప్రవేశాల వివరాల మేరకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 2,49,662 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రవేశాల నమోదు ప్రక్రియ పూర్తయితే విద్యార్థుల సంఖ్య మరింత పెరుగుతుంది. కూటమి నేతల మాటలు నమ్మి తమ ఇంటిలోని పిల్లలందరికీ రూ.15,000 చొప్పున సాయం అందిస్తారని తల్లులు ఆశించారు. తమ పిల్లల చదువులకు ఎంతో ఉపయోగపడుతుందని భావించారు. ఇప్పుడు ఒక్కరికి మాత్రమేనని మెలిక పెట్టడం వారిని తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఆధార్ కార్డును తప్పనిసరిగా అనుసంధానం చేయాలని చెప్పడంతో పాటు 75 శాతం హాజరు, పేదరికం తదితర అంశాలు పథకం అమలుకు ప్రామాణికంగా మార్గదర్శకాలు ఇవ్వడం లబ్ధిదారులకు మరింత కోత పెట్టేందుకేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సోషల్ మీడియాలో వైరల్

తల్లికి మాత్రమే వందనమంటూ మార్గదర్శకాలు విడుదల నేపథ్యంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి రామానాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ తాలూకా వీడియోలు రీల్స్ రూపంలో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వారి మాటలకు సినిమా క్లిప్పింగులు జోడించి నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు.

నాడు 1.48 లక్షల మందికి రూ. 887 కోట్ల లబ్ధి

పేదల విద్యకు అధిక ప్రాధాన్యమిచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి కోసం అమ్మఒడి పథకం ప్రవేశపెట్టి అమలుచేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివించే పేద వర్గానికి చెందిన తల్లుల ఖాతాలకు ఏడాదికి రూ.15 వేల చొప్పున అందజేశారు. 2019 నుంచి సార్వత్రిక ఎన్నికల వరకు నాలుగు విడతల్లో 1,48,342 మంది తల్లులకు రూ.887.9 కోట్ల సాయం అందించారు. తద్వారా పేదల ఇంట విద్యాకాంతులు నింపారు. ఇలా డ్రాప్‌అవుట్స్ సమస్యకు చెక్ పెట్టారు. ప్రతి తల్లీ తన పిల్లల్ని బడికి పంపేలా ప్రోత్సహించారు. అధికారంలోకి వస్తే అమ్మఒడి సాయాన్ని రూ.15,000 నుంచి రూ.17,000 పెంచుతామని ఎన్నికల ముందు జగన్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఆనందం ఆవిరైపోయింది



మాకు ఇద్దరు అబ్బాయిలు. 6,8 తరగతులు చదువుతున్నారు. గత ఎన్నికల్లో తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ సాయం అందిస్తామని టీడీపీ నాయకులు చెప్పారు. ఇప్పుడు ఒక్కరికే ఇస్తారని జీఓ జారీ చేసినట్టు చర్చ జరుగుతోంది. దీంతో మా ఆనందం ఆవిరైపోయింది.

– మండెల దీప్తి, పాలకొల్లు

అంతా అయోమయం



ఇంట్లో చదువుకునే పిల్లలందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తానన్నారు. తీరా ఎన్నికలైన తర్వాతే ఒక బిడ్డకే తల్లికి వందనం ఇస్తామనడం విచారకరం. కూటమి నాయకులు చెప్పింది నిజమనుకున్నాం. నాకు ముగ్గురు పిల్లలు. ఇప్పుడు ప్రభుత్వ ప్రకటనతో అయోమయంలో పడ్డాం.

– కుంచనపల్లి స్వరూపరాణి, సిద్ధాపురం, ఆకివీడు మండలం

మరీ ఇంత అన్యాయమా?



ఎన్నికల్లో అధికారం కోసం ప్రజలను నమ్మించేందుకు వాగ్దానాలు చేయడం.. అధికారంలోకి వచ్చాక వాటిని మర్చిపోవడం సరికాదు. ప్రతి బిడ్డకు రూ.15 వేలు తల్లికి వందనం పేరిట ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇప్పుడు ఒక్కబిడ్డకే ఇస్తానని చెప్పడం అన్యాయం.

– విప్పర్తి సునీత, ఉణుదుర్రు, ఉండి మండలం

హామీకి కట్టుబడాలి



తల్లికి వందనం ద్వారా ఎంత మంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి తీరా జీఓలో ప్రతి తల్లికి మాత్రమే రూ.15 వేలు ఇస్తామని చెప్పినట్టు తెలిసింది. మాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి అందరికీ పథకం వర్తింపజేయాలి.

–కట్టా విజయలక్ష్మీ దుర్గా, భీమవరం 6 వార్డు

రూ.45 వేలు వస్తుందనుకున్నా..



నాకు ముగ్గురు బిడ్డలు. ఏడాదికి రూ.45 వేలు వస్తుందనుకున్నా. ఇప్పుడు తల్లికి రూ.15 వేలు మాత్రమే అని అంటున్నారు. పాఠశాలలో కూడా ఒక్కరికే వస్తుందని చెబుతున్నారు. ప్రతి బిడ్డకూ వస్తుందని తల్లులంతా నమ్మారు. కూటమి నేతల మాట ప్రకారం అందరికీ ఇవ్వాలి.

– బి.రాజ్యలక్ష్మి, సిద్ధాంతం

హామీ అమలు చేయాలి



ఎన్నికల ప్రచారంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం పేరిట రూ.15 వేల చొప్పున ఇస్తామన్నారు. ఇప్పుడు ప్రతి తల్లికీ అని మాత్రమే జీఓలో ఉన్నట్టు తెలుస్తుంది. నాకు ముగ్గురు ఆడపిల్లలు. ప్రభుత్వ బడిలో చదువుతున్నారు. ఇచ్చిన హామీను అమలు చేయాలి.

– గెద్దం భారతి, భీమవరం 2వ వార్డు

ఏ మాత్రం తగదు



కూటమి అధికారంలోకి వస్తే ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం పేరుతో లబ్ధి చేకూరుస్తామన్నారు. ఇప్పుడు ఒక్కరికే అనే ప్రచారం జరుగుతోంది. ఇది ఎంత మాత్రం తగదు. బడికి వెళ్లే పిల్లలు అందరికీ డబ్బులు వస్తాయని ఎదురుచూస్తున్నాం.

– తామరాడ విష్ణు, 18వ వార్డు, నరసాపురం

ఒక్కరికే అనడం సరికాదు



ఎన్నికల సమయంలో కూటమి పార్టీలు చెప్పినట్టు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం లబ్ధి అందించాలి. మా బాబు పదో తరగతి, పాప ఇంటర్ చదువుతోంది. ప్రభుత్వం ఇప్పుడు కుటుంబంలో ఒక్కరికే నగదు ఇస్తామని ప్రకటించడం సరికాదు. ఎన్నికల హామీని నెరవేర్చాలి.

– పొన్నమళ్ల విజయ, అత్తిలి

ఆక్వా రైతులకు అండగా నిలవండి



వైఎస్సార్‌సీపీ అధినేత జగన్‌ను కలిసిన అప్పడా వైస్ చైర్మన్ వడ్డి రఘురామ్, నాయకులు



వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు జగన్‌ను కలిసిన పాలకొల్లు ఇన్‌చార్జి గుడాల గోపి, నాయకులు

తాడేపల్లిగూడెం/తాడేపల్లిగూడెం రూరల్: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అప్పడా మాజీ వైస్‌చైర్మన్ వడ్డి రఘురాం గురువారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆక్వా రైతులకు కూటమి ఇచ్చిన హామీలను అమలు చేసేలా పార్టీ తరఫున ప్రయత్నం చేయాలని, ఆక్వా రైతులకు అందుబాటులో ఉండాలని జగన్ కోరినట్టు రఘురాం చెప్పారు. జగన్‌ను కలిసిన వారిలో జెడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు, సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, సేవాదళ్ మండల చైర్మన్ కొండుబోయిన కృపావరం, మాజీ సర్పంచ్ మాకరాజు సతీష్, దారపురెడ్డి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలి

పాలకొల్లు అర్బన్: వైఎస్సార్ సీపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలకొల్లు నాయకులకు దిశానిర్దేశం చేశారు. గురువారం తాడేపల్లిలోని నివాసంలో వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) నాయకత్వంలో సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు జగన్‌ను కలిశారు. పార్టీ శ్రేణులంతా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని జగన్ సూచించినట్లు గుడాల గోపి విలేకరులకు తెలిపారు. డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, మాజీ కౌన్సిలర్లు కొత్రగింజల శ్రీనివాస్, రేలంగి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గంటా నరేష్‌బాబు, నాయకులు ఉచ్చుల స్టాలిన్, పెచ్చెట్టి కృష్ణాజీ, కల్యాణం గంగాధరరావు, చెన్ను విజయ్, కొండా గణేష్ ఉన్నారు.

ఇంటి తలుపులు పగలగొట్టి చోరీ

ద్వారకాతిరుమల: గుర్తు తెలియని వ్యక్తులు తాళం వేసి ఉన్న ఇంటి తలుపులను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన ద్వారకాతిరుమలలోని శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయ సమీపంలో గురువారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన మొవ్వా దుర్గా పురుషోత్తమ వెంకట రమణరావు గానుగ మిల్లును నడుపుతున్నాడు. అనారోగ్యానికి గురవడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను గత 20 రోజుల క్రితం గుంటూరులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అప్పటినుంచి వారంతా ఆస్పత్రిలోనే ఉంటున్నారు. ఈ క్రమంలో తాళాలు వేసి ఉన్న రమణరావు ఇంటిని దొరసానిపాడుకు చెందిన ఆయన సోదరుడు మొవ్వా సూర్యనారాయణ ప్రతిరోజూ పర్యవేక్షించేవారు. ఈనెల 1న పెన్షన్ తీసుకున్న తరువాత సొంత పనిమీద వేరే గ్రామానికి వెళ్లిన సూర్యనారాయణ తిరిగి బుధవారం స్వగ్రామానికి చేరుకున్నారు. ద్వారకాతిరుమలలోని రమణారావు ఇంటిని చూసేందుకు గురువారం సాయంత్రం వెళ్లగా వంటింటి తలుపు కింద భాగం పగలగొట్టి ఉండటం కనిపించింది. వెంటనే స్థానికులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఆ తరువాత వారు ఇంటి లోపలకు వెళ్లిచూడగా ఇంట్లోని రెండు బెడ్ రూమ్‌ల డోర్ హ్యాండిల్స్ విరిగి, తలుపులు తెరచుకుని ఉన్నాయి. అలాగే బీరువాలోని దుస్తులు, వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బాధిత కుటుంబం వచ్చి పరిశీలిస్తే గాని ఇంట్లో ఏవేం పోయాయన్నది తెలియదు. ఇదిలా ఉంటే శుక్రవారం చోరీ జరిగిన ఇంటిని క్లూస్ టీం పరిశీలించనుందని తెలిసింది.



దుండగులు పగలగొట్టిన వంటింటి తలుపు, ఇంట్లో తెరిచి ఉన్న బీరువా తలుపులు

కుటుంబ నియంత్రణపై అవగాహన అవసరం

కలెక్టర్ నాగరాణి



భీమవరం కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

భీమవరం (ప్రకాశంచౌక్): వివాహ వయసు, కుటుంబ నియంత్రణలపై ప్రతిఒక్కరికీ అవగాహన కల్పించడం ద్వారా జనాభాను నియంత్రించవచ్చని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం భీమవరం కలెక్టరేట్‌లో జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కుటుంబ నియంత్రణపై పోస్టర్లు, బ్యానర్లు ద్వారా అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భనిరోధక సాధనాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 24 వరకు ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమాలను మూడు దశలుగా చేపట్టారని, తొలి రెండు దశల్లో కుటుంబ సంక్షేమ సదుపాయాలు, తాత్కాలిక, శాశ్వత పద్ధతులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. మూడో దశలో ఈనెల 24 వరకు తాత్కాలిక, శాశ్వత పద్ధతుల ద్వారా సేవలను అందించి లక్ష్యాలు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అవార్డుల ప్రదానం : కుటుంబ నియంత్రణకు కృషి చేసిన వైద్య సిబ్బందికి ప్రథమ, ద్వితీయ అవార్డులను ప్రదానం చేశారు. ఉత్తమ అవార్డులు పొందిన వారు స్త్రీ వైద్య నిపుణులు, ఉత్తమ వేసెక్టమీ సర్జన్, ఉత్తమ కౌన్సిలర్లు, ఉత్తమ ఏఎన్‌ఎంలు, వివిధ గ్రామాల సర్పంచులు ఉన్నారు. వేసక్టమీ చేయించుకున్న జంటకు, కుటుంబ నియంత్రణ సాధనాలు అమర్చిన వారికి, కుటుంబ నియంత్రణ ఇంజెక్షన్ వేసుకున్నవారికి రూ.5 వేల చొప్పున పారితోషకాన్ని అందజేశారు. డీఎంహెచ్‌ఓ డి.మహేశ్వరరావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ భానునాయక్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి దేవ సుధ, జిల్లా గణాంక అధికారి ప్రసాద్, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్ ఉల్లంఘిస్తే ఊరుకోం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ

జంగారెడ్డిగూడెం రూరల్/జంగారెడ్డిగూడెం: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించకుండా ప్రొటోకాల్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని, ఇలా చేయడం అధికారులకు తగదని జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి అన్నారు. జంగారెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలతో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ బస్సు ప్రారంభోత్సవం, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, జిల్లాపరిషత్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సంబంధించిన రహదారుల శంకుస్థాపన కార్యక్రమాలకు తనను, ఎంపీపీని, అలాగే ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలను ఆహ్వానించలేదన్నారు. ప్రజాధనంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు తప్ప ఏ ఒక్కరి సొంత డబ్బులతో కాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఆహ్వానించకుండా అవమానించడం అధికారులకు సరికాదన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా తీర్పును తాము శిరసా వహిస్తున్నామని, అలాగే ప్రజాప్రతినిధులుగా ఉన్న తమను కూడా పరిగణనలోకి తీసుకుని కార్యక్రమాలకు ఆహ్వానించి ప్రజాసేవలో భాగస్వామ్యం చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఇదే ఒరవడి కొనసాగితే అధికారులపై కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తామని, అప్పటి మారకుంటే ఆందోళనలు కొనసాగిస్తామని బాబ్జీ అన్నారు. తాము గత ప్రభుత్వంలో అన్ని పార్టీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కలుపుకుంటూ మండల పరిషత్ నిధులు ఇచ్చామని గుర్తుచేశారు. గ్రామాల్లో జరిగే కార్యక్రమాలకు వేరే పార్టీల ప్రజాప్రతినిధులను కూడా ఆహ్వానించాలని తాను అధికారులకు సూచించేవాడినని అన్నారు.

కనీస వేతనం చెల్లించాలి

ఏలూరు(మెట్రో): జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో దినసరి వేతనం కింద పనిచేస్తున్న ఎన్‌ఎంఆర్ కార్మికులకు 2024–25కి సంబంధించి కలెక్టర్ కె.వెట్రి సెల్వి అధ్యక్షతన జరిగిన జిల్లా ఎన్‌ఎంఆర్ వేతన కమిటీ సమావేశంలో దినసరి వేతనాన్ని నిర్ణయించారు. స్థానిక కలెక్టర్ చాంబర్‌లో గురువారం కనీస వేతనాల అమలుపై అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ శాఖల్లో ఎన్‌ఎంఆర్ డైలీ వేతనం కింద పనిచేస్తున్న కార్మికులకు నిర్ణయించిన వేతనం కన్నా తక్కువ వేతనం చెల్లించకూడదని ఆమె స్పష్టం చేశారు.

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services,
Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.202 of 2023 in OA No.129 of 2014

IDBI Bank Limited., Rajahmundry
Versus
Sri Chennu Kondayya & Others

To:
(CDR 2) **Sri Alluri Vijaya Rama Raju**, S/o. Sri Satyanarayana Raju, D.No.2-22-1/105, Bhagya Nagar Street, Shanti Apartments, Kukatpalli, Ranga Reddy.
(CDR 3) **Sri Mallareddy Ravi Sekhar**, S/o. Atchuta Rao, D.No.1-88-1, Bhuvvanpalli Village, NI, Damuru Mandal, West Godavari District.
(CDR 4) **Sri Vanapalli Pallaiah,** S/o. V. Subba Rao, D.No.6-7-8, Reddy Land, Madiwada Centre, West Godavari District.
(CDR 6) **Sri Vanapalli Venkateswara Rao**, S/o. V. Subba Rao, D.No.7-28-7, Road No.4, Mahalakshmi Nagar, Tadepalligudem, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/129/2014** an amount of **Rs.59,73,368/-** (Rupees Fifty Nine Lakhs Seventy Three Thousand Three Hundred and Sixty Eight Only) along with pendentellite and future interest **@13.75%** per annum with compounded yearly rests w.e.f **28-03-2014** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **29/08/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, ...

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 07/03/2024)

(B.N.S.V.S.K.Bangarraju)
RECOVERY OFFICER

ఉత్తమ వైద్యాధికారిగా రంగమనాయుడు



జిల్లా కలెక్టర్ సి.నాగరాణి చేతులమీదుగా అవార్డును అందుకుంటున్న వైద్యాధికారి రంగమనాయుడు

పాలకోడేరు: ఉత్తమ వైద్యాధికారిగా పాలకోడేరు పీహెచ్‌సీ వైద్యాధికారి చినమిల్లి రంగమనాయుడు అవార్డుకు ఎంపికయ్యారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని గురువారం జిల్లా కలెక్టర్ సి నాగరాణి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. జిల్లాలో అత్యధికంగా మహిళలకు ట్యూబెక్టమి, వేసెక్టమీ ఆపరేషన్లు 150 వరకు చేసినందుకుగాను ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరరావు, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ భానునాయక్ ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రంగమనాయుడిని పాలకోడేరు వైద్య సిబ్బంది, పీహెచ్ఎన్ కుమారి, సూపర్‌వైజర్లు శంకర్, అమ్మాజీ, నాగమణి, వైద్యసిబ్బంది అభినందించారు.

చికిత్స పొందుతూ జట్టుకూలీ మృతి

పెంటపాడు: ఇటీవల ప్రమాదంలో గాయపడిన ఒక వ్యక్తి విజయవాడ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పెంటపాడు ఎస్సై శంకర్ తెలిపిన వివరాల ప్రకారం రాచర్ల గ్రామానికి చెందిన జమ్ము శ్రీనివాస్ (37) అలంపురం ఎంసీ వినాయక రూరల్ గోడౌన్‌లో జట్టుకూలీగా పనిచేస్తున్నాడు. జూన్ 18న లారీలోకి తవుడు బస్తాల లోడింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తూ పైనున్న బస్తాల లాటు అతడిమీద పడింది. ఈ ఘటనలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతడిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. భార్య ఆదిలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహం



కేవీకేలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం: ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే కార్యక్రమంలో భాగంగా 2024–25 సంవత్సరంలో వెంకట్రామన్నగూడెం కేవీకే ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనా క్షేత్రాల ఏర్పాటు ద్వారా ఔత్సాహిక రైతులను, యువకులను ప్రకృతి వ్యవసాయం వైపు తీసుకొచ్చే ప్రయత్నాలను చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వరి, మొక్కజొన్న, కూరగాయల పంటల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తెలియజేస్తారు. మొక్కజొన్న పంటలో అధికంగా నత్రజని వాడకం వల్ల అధిక చీడపీడలకు గురవ్వడమే కాకుండా సమర్థవంతంగా వినియోగించుకోలేదు. నత్రజని వాడకాన్ని తగ్గించి సాధారణ దిగుబడి సాధించుకోవడం కోసం క్షేత్రస్థాయి పరిశీలనల అనంతరం అవగాహన కల్పిస్తారు. సాంకేతిక పరిజ్ఞానాలపై రైతులకు అవగాహన కల్పిస్తామని కేవీకే సమన్వయకర్త ఇ.కరుణశ్రీ తెలిపారు.

వైనాట్‌కు చైస్ అవార్డు



బెంగళూరులో అవార్డు అందుకుంటున్న వెంకటరాయుడు

తణుకు: 2024వ సంవత్సరంలో ఉత్తమ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల చైస్ అవార్డును ఆసియా టుడే మీడియా ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా గురువారం తణుకు వైనాట్ ఎలక్ట్రానిక్స్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ జుజ్జవరపు వెంకటరాయుడు అందుకున్నారు. ఈ మేరకు బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్, ఎంపీ పద్మశ్రీ డాక్టర్ సీఎన్ మంజునాథ్, బాలీవుడ్ నటుడు, ఎంపీ గుల్షన్‌గ్రోవర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకటరాయుడు మాట్లాడుతూ ఆదరించిన వినియోదారులు, భాగస్వాములు, మద్దతుదారులకు కృతజ్ఞతలు తెలిపారు.

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services,
Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

R.P. No.858 of 2018 in OA No.89 of 2016

IDBI Bank Ltd, Danvalpeta Branch, Rajahmundry, East Godavari District
Versus
Sri Kovvuri Muni Vara Prasad Reddy & Others

To:
(CDR 1) **Sri Kovvuri Muni Vara Prasad Reddy,** S/o. K. Manikyala Reddy, D.No.2-133/2, Pallapu Veedhi, Rayalam Village, Bhimavaram, West Godavari District.
(CDR 2) **Sri Goluguri Srirama Reddy,** S/o. G. Satyanarayana Reddy, D.No.26-8-28-S1, Shiridi Sai Apartments, Bulusumudi, Ward No.33, Bhimavaram, West Godavari District.
(CDR 3) **Sri Guttula Lenin**, S/o. Rama Krishna, D.No.24-181/2, Bothuvari Palem, Attili Mandal, West Godavari District.
(CDR 4) **Sri Vintha Pratap Reddy**, S/o. Sai Satyanarayana Reddy, D.No.22-16-7, R.H. Road, Ward No.9, Bhimavaram, West Godavari District.
(CDR 5) **Sri Pulagam Eswar Reddy**, S/o. Venkata Satyanarayana Reddy, D.No.1-113/1, Devapudi Village, Mudinepalli Mandal, Krishna District.
(CDR 6) **Sri Kovvuri Anjaneya Reddy,** S/o. Bhaskar Reddy, D.No.1-139, Aravalli Village, Attili Mandal, West Godavari District.
(CDR 7) **Sri Anisetty Mavullu,** S/o. Satyam, R/at 14-6, Yanamaduru Village, Bhimavaram, West Godavari District.
(CDR 8) **Sri Shaik Mohabub Subhani**, S/o. Kutubuddin, D.No.2-93, Pedalanka, Mulalanka Village, Kalidindi Mandal, Krishna District.
(CDR 9) **Sri Goluguri Rama Krishna Reddy,** S/o.Satyanarayana Reddy, F-8, Shiridi Sai Apartments, Bhimavaram, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/89/2016** an amount of **Rs.1,47,31,384/-** (Rupees One Crore Forty Seven Lakhs Thirty One Thousand Three Hundred Eighty Four Only) along with pendentellite and future interest **@12.75%** p.a. with yearly rests w.e.f. **01-02-2016** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **08/08/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay, ...

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 28/12/2023)

(B.N.S.V.S.K.Bangarraju)
RECOVERY OFFICER

FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services,
Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530 020.

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)

RC/65/2023 **Date :12.02.2024**

IDBI Bank Limited, Danvaipeta Branch, Rajahmundry, East Godavari District.
Versus
Smt. Janapamula Suryavathi & Others

To:
(CD -2) **Sri Alluri Vijaya Rama Raju,** S/o. Sri Satyanarayana Raju, D. No. 2-22-1/105, Bhagya Nagar Street, Shanti Apartment, Kukatpalli, Ranga Reddy District, Telangana.
(CD -4) **Sri Vanapalli Pallaiah,** S/o. Sri V. Subba Rao, D.No.6-7-8, Reddy Land, Madiwada Centre, West Godavari District.
(CD -6) **Sri Vanapalli Venkateswara Rao,** S/o. Sri V. Subba Rao, D.No.7-28-7, Road No.4, Mahalakshmi Nagar, Tadepalligudem Mandal, West Godavari District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA /143/2014** an amount of **Rs.73,67,063/-** (Rupees Seventy Three Lakhs Sixty Seven Thousand and Sixty Three Only) along with pendentellite and future interest **@13.75%** p.a. with yearly rests from the date of application i.e. **28-03-2014** till realization/ date of payment and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.

You are hereby ordered to appear before the undersigned on **03/09/2024 at 10:30 a.m.** for further proceedings.

In addition to the sum aforesaid you will be liable to pay:

a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.

Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him expect with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any proces against such property in execution of a decree for the payment of money.

16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contray to such attachment shall be void as against all claims enforceable under the attachment.

(Given under my hand and the seal of the Tribunal, on this date : 12/02/2024)

(Avasarala Anil)
Recovery Officer,
Debts Recovery Tribunal, Visakhapatnam

పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 81144 35036, E-Mail: cs8333@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, కాకినాడ టెంపుల్ స్ట్రీట్ (081610) : **ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు:** మెస్సర్స్ హిందుస్థాన్ డివైసెస్ (ప్రొప్రయిటర్ : శ్రీ నందం బాబీ) (ఖాతా నెం.08164011000427, 081610IB00000014, 081610IB00000023, 08167121000028, 081610EG00000068). మెస్సర్స్ హిందుస్థాన్ డివైసెస్, ప్రొప్రయిటర్ : శ్రీ నందం బాబీ, 8-252/10ఎ, గ్రౌండ్ ఫ్లోర్, సూర్యప్రద ఇండస్ట్రియల్ పార్క్ సత్యవాడ రోడ్డు, తేతలి, తణుకు – 534218.

డిమాండ్ నోటీసు తేది.01-06-2022, బకాయి మొత్తం: తేది.31-05-2022 నాటికి రూ.2,86,21,886.60 పై. మరియు **తేది.01.06.2022** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును). **లాంఛనాత్మక స్వాధీనతా తేది : 21-09-2022**

బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 29-07-2024, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-

ఇ -వేలం తేది మరియు సమయం : 30-07-2024 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు	రిజర్వు ధర	బయానా (ఇఎమ్‌డి)
సమాన తనఖాలో గల పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మండలం, తేతలి గ్రామం & గ్రామ పంచాయితీ, శ్రీ సూర్యప్రద ఇండస్ట్రియల్ పార్క్, డి.నెం.8-252/10ఎ, ఆర్.ఎస్.నెం.282/5,6 లోని 502.40 చ॥గ॥ల ఏరియా విస్తీర్ణంలో క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో గల నివాస భవనం. **హద్దులు : ఉత్తరం:** 40 అ॥ల వెడల్పు లే అవుట్ ప్లాన్ పంచాయితీ రోడ్డు, **తూర్పు :** జక్కంశెట్టి సూర్యనారాయణ గారి ప్లాట్ నెం.6 స్థలం, **దక్షిణం :** బొల్లిన మాలతీ దేవి గారి భూమి, **పడమర :** చింతా చంద్ర భగవాన్ రెడ్డి గారి భూమి. (సేల్ డీడ్ నెం.3912/2018, తేది.27.09.2018)	రూ. 122.19 లక్షలు	రూ. 12.21 లక్షలు

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

నియమ నిబంధనలు:
1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై'** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ **https://www.mstcecommerce.com** ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.30.07.2024న ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయచేసి **www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in** వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 09-07-2024
ప్రదేశం : విశాఖపట్నం

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

FORM -17
[See Rule No. 53 of the Second Schedule to the Income Tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayana Bhavan, Dabagardens, Visakhapatnam-530020.

R.P.No. 1198 of 2018 In O.A.No.426 of 2013

IDBI Bank Ltd., Danavaipeta Branch, Rajahmundry, E.G. District
Versus
Sri Pichhetti Srinivasa Rao & Others

To
CD -1: **Sri Picchetti Srinivasa Rao,** S/o. Satyanarayana, D.No.11-140, Valluru Achanti Mandal, West Godavari District.
CD -2: **Sri Bokka Tatarao,** S/o. Nagabhushanam, D.No.5-51/1, Gumparu Village, Yelamanchali Mandal, Tadepalli, West Godavari District.
CD -3: **Sri Kandella Venkateshulu, S/o. Gotaiah, D.No.2-77,** Matlapalem Illapakurru, Yelamanchali Mandal, West Godavari District.
CD -5: **Sri Kapavarapu Venkateswara Rao**, S/o. Issa Rao, D.No.1-88, Narasimharappalem, Valluru, Achanta Mandal, West Godavari District.
CD -6: **Sri Keta Masenu Rao,** S/o. Satyanarayana, D.No.1-116, Ravipaadu, Paduru Mandal, West Godavari District.
CD -7: **Sri Kunche Pedda Venkateswara Rao**, S/o. Dasu, D.No.4-202, Doddipatla Village, Yelamanchali Mandal, West Godavari District.
CD -8: **Sri Kunche Srinivasa Rao,** S/o. Mohan Rao, D.No.4-14/2, Illapalurru Village, Yelamanchali Mandal, West Godavari District.
CD -9: **Sri Paidi Rambabu,** S/o. Dharma Rao, D.No.1-200/1, Siragalapili Village, Yelamanchali Mandal, West Godavari District.
CD -10 : **Sri Sirra Nagendra Prasad**, S/o. Subba Rao, D.No.4-82/1, Illapalurru Village, Yelamanchali Mandal, West Godavari District.
CD -12 : **Sri Dake Sudarshana Rao**, S/o.Mahankali, D.No.2-166, Illapalurru Village, Yelamanchali Mandal, West Godavari District.
CD -13 : **Sri Vanapalli Pallaiah,** S/o. Subba Rao, D.No.6-78, Reddy Street, Akividu Village & Mandal, West Godavari District.
CD -14 : **Smt. Vanapalli Lakshmi Manga Tayaru**, W/o. Pallaiah, D.No.6-78, Reddy Street, Akividu Village & Mandal, West Godavari District.

Whereas in execution of Recovery Certificate dated **07.06.2022** in **O.A.No. 426 of 2013** for **Rs.26,69,57,348/-** with future interest @14% p..a. with yearly rests from **27.09.2013** till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immoveable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on after fifteenth day from the date of publication of this notice has been fixed for drawing up the <u>Proclamation of sale</u> and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTIES : SCHEDULE

